పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# నేడే రేవళ్లు సచివాలయంలో పి జి ఆర్ ఎస్

**మండల అభివృద్ధి అధికారి "జీడివి ప్రసాదరావు "**



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 23:**జిల్లా కలెక్టర్ టి నిశాంతి ఆదేశాలతో మండలంలో నిర్వహించే పి జి ఆర్ ఎస్ ఈనెల 24న రేవళ్లు సచివాలయంలో నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి జి డి వి ప్రసాద్ రావు తెలిపారు. ఈ పి జి ఆర్ ఎస్ లో మండల స్థాయి అధికారులు అందరూ హాజరవుతారని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తీసుకురావాలని కోరారు. వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు కావున మండల వాసులు ఈ పిజిఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

# వైసీపీ కంచుకోటలో జనసేన జోరు..?

**పాడేరు రాజకీయాల్లో మారుతున్న సమీకరణాలు!**




**గూడెం కొత్త వీధి, పెన్ పవర్,ఆగస్టు 23:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం ఒకప్పుడు వైఎస్సార్‌సీపీకి కంచుకోటగా ఉన్నప్పటికీ.. ప్రస్తుతం రాజకీయ సమీకరణాలు క్రమంగా మారుతున్నాయనే చర్చ సాగుతోంది. ముఖ్యంగా గూడెం కొత్తవీధి, చింతపల్లి మండలాల్లో జనసేన పార్టీ చాప కింద నీరులా విస్తరిస్తోందని రాజకీయ వర్గాల్లో అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో జనసేన పార్టీ పట్ల యువతలో ఆసక్తి పెరుగుతోందని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం, గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించడం, మారుమూల ఆదివాసీ గ్రామాలకు రహదారుల నిర్మాణం వంటి అంశాలు గిరిజన యువతను జనసేన వైపు ఆకర్షిస్తున్నాయని వారు పేర్కొంటున్నారు.గూడెం కొత్తవీధి మండలంలోని పలు పంచాయతీల్లో గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఆధిక్యత ప్రదర్శించినప్పటికీ.. రానున్న పంచాయతీ ఎన్నికల్లో కొన్ని పంచాయతీల్లో జనసేన అభ్యర్థులు విజయాన్ని సాధించే అవకాశాలు ఉన్నాయని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, యువతను పెద్ద ఎత్తున పార్టీలోకి ఆకర్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది.పాడేరు నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లో కీలక స్థానాల్లో జనసేన తన సత్తా చాటుతుందని ఆ పార్టీ నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రామస్థాయిలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో.. జనసేన ప్రభంజనాన్ని అడ్డుకోవడం అంత సులభం కాదని వారు వ్యాఖ్యానిస్తున్నారు.అయితే ఎన్నికల నోటిఫికేషన్, అభ్యర్థుల ఎంపిక, స్థానిక రాజకీయ సమీకరణాల తర్వాతే జనసేన ప్రభావం ఏ స్థాయిలో ఉంటుందో స్పష్టమవుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. దీంతో పాడేరు నియోజకవర్గంలో రానున్న పంచాయతీ ఎన్నికలు వైసీపీ, జనసేనతో పాటు కూటమి రాజకీయాలకు కీలక పరీక్షగా మారనున్నాయి.

# డేగలపుట్టులో చెట్లు కూలి ఇల్లు ధ్వంసం



- ప్రభుత్వం స్పందించి బాధ్యత గోపాల్ కుటుంబానికి నష్టపరిహారం అందజేయాలి.
- వైసిపి మండల పార్టీ నాయకుడు నాయకం సురేష్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 23.**భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి మండలంలోని దేగలపుట్టు గ్రామానికి చెందిన గోపాల్ యొక్క గృహంపై ఆదివారం మధ్యాహ్నం భారీ చింత చెట్టు కూలి ఇల్లు పాక్షికంగా దెబ్బతిందనీ వైసిపి మండల నాయకులు నాయకం సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ.. చింత చెట్టుతో పాటు ప్రక్కన ఉన్న వెదురు దుబ్బులు కూడా గృహంపై పడటంతో ఇల్లు పాక్షికంగా దెబ్బతిందన్నారు. బాధితుడు గోపాలకు సంబంధించి పశువుల శాల నేల కొరిగాయని, రేకులు, పెంకులు కొన్ని ధ్వంసం అయినట్లు తెలిపారు. చెట్టు కూలిపోయే సమయంలో భారీ శబ్దానికి కుటుంబ సభ్యులు ఇంటి నుంచి బయటకు పరుగులు తీసారని, దీంతో పెను ప్రమాదం తప్పిందని సురేష్ తెలిపారు. జరిగిన ఘటనపై అధికారులకు సమాచారం అందించామని, ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆరు నెలలుగా జీతం అందక అవస్థలు..



**నలుగురు పిల్లలతో పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబం ఆవేదన**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 23:**గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సేవలందిస్తున్న ఓ పారిశుద్ధ్య కార్మికుడికి ఆరు నెలలుగా జీతం అందక కుటుంబ పోషణ భారంగా మారింది. నలుగురు పిల్లలు, భార్యతో కలిసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుర్ర చింటూ.. అధికారులు స్పందించి తనకు రావాల్సిన జీతాలు వెంటనే అందించాలని వేడుకుంటున్నాడు.సీలేరు మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న చింటూ.. సుమారు ఐదేళ్ల క్రితం ఒడిశా నుంచి వలస వచ్చి కుటుంబ పోషణ కోసం వివిధ పనులు చేసుకున్నాడు. ప్రస్తుతం పంచాయతీలో ప్రతిరోజూ చెత్తను తొలగిస్తూ పారిశుద్ధ్య సేవలు అందిస్తున్నాడు. తనతో పాటు పనిచేస్తున్న ఇతర కార్మికులకు జీతాలు అందుతున్నప్పటికీ, తనకు మాత్రం గత ఆరు నెలలుగా వేతనం అందలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.జీతం రాకపోవడంతో నిత్యావసరాలు, పిల్లల పోషణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చింటూ భార్య ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం, మండల అధికారులు తక్షణమే స్పందించి బకాయి వేతనాలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరింది.బ్యాంకు ఖాతా లేకపోవడంతో జీతం చెల్లింపులో సమస్య ఏర్పడిందని, సమస్యను పరిష్కరించి చింటూకు వెంటనే జీతం అందేలా చర్యలు తీసుకుంటామని గ్రామ సెక్రటరీ తెలిపారు. ప్రజా ఆరోగ్యం కోసం నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడి సమస్యపై అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

# మాజీ జడ్పీటీసీ మామిడి చంద్రరావును పరామర్శించిన వైసీపీ నాయకులు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 23:**గూడెం కొత్తవీధి మండలం నిమ్మలపాలెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ జడ్పీటీసీ మామిడి చంద్రరావును వైసీపీ నాయకులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వైసీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణ తదితరులు చంద్రరావును పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశగిరి నాగులమ్మ, వైస్ ఎంపీపీ తదితరులు పాల్గొన్నారు.

# కరీముఖిపుట్టులో వైసీపీ బలోపేతానికి కృషి




**పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలి.**

**మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి ముఖి రామ్ ప్రసాద్.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 23.**మండలంలోని కరీముఖిపుట్టు పంచాయతీలో వైసీపీ ముఖ్య నేతలతో మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి ముఖి రామ్ ప్రసాద్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ.. రానున్న స్థానిక ఎన్నికల్లో వైస్సార్సీపీ ప్రతిపాదించిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని నేతలకు దిశ నిర్దేశం చేశారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైస్సార్సీపీ ప్రతిపాదించిన అభ్యర్థులు గెలుపుకు సమిష్టిగా పని చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించి మన పార్టీ సత్తా చాటాలని పిలుపు ఇచ్చారు. ఎప్పుడు స్థానిక ఎన్నికలు వచ్చినా మన యొక్క కార్యకర్తలు అభిమానులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.టీ.ఐ, అధ్యక్షులు జి అర్జున్, వైసీపీ సీనియర్ నాయకులు. వి. సుభాష్, పంచాయతి అధ్యక్షులు పి.ఆనందరావు, వసంతకుమార్, జయరాం, జోగారావు, చలపతి జగన్రాయ్, పంచాయతీలో గల 18 గ్రామాల నుండి ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

